

జెడ్పీ చైర్మన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విజయనగరం ఫోర్ట్: డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ భావన దంపతులు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులకు శనివారం ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస్‌రావు, ఎస్పీ దీపికా పాటిల్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్‌డీఓ సూర్యకళను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

మునగ మొక్కల పంపిణీ



మునగ మొక్కలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ కల్యాణి, తదితరులు

పూసపాటిరేగ: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఎంపీపీ మహంతి కల్యాణి వివిధ గ్రామాల సమైక్య సంఘ సభ్యులకు శనివారం మునగ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొక్కల ద్వారా ఫలసాయిం పొంది ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ఎంపీడీఓ జి.రామారావు, తహసీల్దార్ ఇ.భాస్కరరావు, వెలుగు ఏపీఎం పెంటంనాయుడు పాల్గొన్నారు.

సుఖసంతోషాలతో వర్థిల్లాలి

నెల్లిమర్ల: నూతన సంవత్సరంలో ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నేతలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు ఆకాంక్షించారు. శనివారం ఆయన మాట్లాడుతూ, 2023వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా అభివృద్ధిపథంలో పయనించాలన్నారు. అన్నివర్గాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



మరింత మందికి ఆరోగ్యశ్రీ సేవలు

విజయనగరం ఫోర్ట్: ఆరోగ్యశ్రీ సేవలు ఎక్కువ మంది వినియోగించుకునేలా చూడాలని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఉప్పు అప్పలరాజు అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలోఆరోగ్య మిత్రలకు శనివారం సెల్‌ఫోన్‌లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నెట్‌వర్క్ ఆస్పత్రులకు వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. అన్ని రకాల సేవలు ఉచితంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీమ్ లీడర్లు తుంపల్లి జనార్దనరావు, భానుప్రసాద్, రాయవరపు ముత్యాలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యమిత్రలకు సెల్‌ఫోన్లు అందజేస్తున్న కో ఆర్డినేటర్ డాక్టర్ అప్పలరాజు

ఇద్దరి అరెస్ట్

విజయనగరం క్రైమ్: గంజాయి తాగుతున్న ఇద్దరు యువకులను వన్‌టౌన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు అందించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక ఉడా కాలనీ శివారు ప్రాంతంలో ఇద్దరు యువకులు గంజాయి తాగుతుండగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొదటి విడతగా మందలించామని, ఇకపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

























































క్లుప్తంగా

ఏపీజీఈఏ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ గిరిబాల

నెల్లిమర్ల: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం నెల్లిమర్ల తాలూకా శాఖ రూపొందించిన 2023 నూతన క్యాలెండర్‌ను నెల్లిమర్ల మండల ప్రజాపరిషత్ అధికారి జి. గిరిబాల శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సహ అధ్యక్షుడు హెచ్. భానోజీరావు, ఈఓపీఆర్‌డీ పి.వీరన్నదొర, పి.శంకరరావు, పి.సర్వేశ్వరరావు, బి.శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతి చెందిన శ్రీనివాస్

పద్మనాభం: పద్మనాభం మండలం నరసాపురం గ్రామ సమీపంలోని కరకబంద వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పద్మనాభం ఎస్ఐ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా విజయనగరం మండలం బడుకొండపేట గ్రామానికి చెందిన బడుకొండ శ్రీనివాస్(30) గోనె సంచుల కోసం తమ గ్రామం నుంచి బైక్‌పై శనివారం ఉదయం పద్మనాభం మండలం తునివలస పంచాయతీ నరసాపురంలో ఉన్న అమ్మమ్మ గారి ఇంటికి బయలుదేరాడు. మార్గంమధ్యలో నరసాపురం గ్రామ సమీపంలోని కరకబంద వద్ద మంచు వల్ల దారి కనిపించకపోవడంతో కూలీలను విజయనగరం తీసుకువెళుతున్న టాటీ ఏసీని ఢీకొట్టాడు. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం విజయనగరం మహారాజ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే శ్రీనివాస్ మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మృతుడు భార్య రేవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. మృతుడు శ్రీనివాస్‌కు వివాహమై రెండో ఏడాది నడుస్తోంది. శ్రీనివాస్ పెయింటింగ్ కాంట్రాక్టర్ వర్క్‌తో పాటు వ్యవసాయ పనులు చేస్తుంటాడు. మృతుడికి భార్య రేవతితో పాటు నాలుగు నెలల కుమారుడు, తమ్ముడు నాగరాజు, తల్లిదండ్రులు ఉన్నారు.

విద్యారంగ అభివృద్ధికి విప్లవాత్మక నిర్ణయాలు



విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

డెంకాడ: విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని, అమలు చేస్తోందని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని జగన్నాథపురం కేజీబీవీలో విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, ఎంఈఓ అంబళ్ల కృష్ణారావు, ఎంపీడీవో స్వరూపారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు సరగడ బంగారురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే సీఎం లక్ష్యం

జామి: పేద ప్రజల అభ్యున్నతే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అలమండ గ్రామంలో శనివారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా వారికి కలిగిన లబ్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతీ గడపకు సంక్షేమ పథకాలు అందాలని, పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక బృహత్తర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజల ముంగిటకే పాలన అందిస్తున్నారన్నారు. పార్టీలు, కుల మతాలకు తావులేకుండా కేవలం అర్హతే ప్రమాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే సీఎంను చేయాలని కోరారు. నియోజకవర్గ ప్రజలందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గొర్లె సరయు, ఎంపీపీ సబ్బవరపు అరుణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, మాజీ ఎంపీపీ కాకర్లపూడి సూరిబాబురాజు, వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు, సర్పంచ్ కోట పాపమ్మ, ఉప సర్పంచ్ లగుడు దేముడు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నేతలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

జామి: మండలంలో అలమండ గ్రామానికి చెందిన కె.కృష్ణంరాజుకి కాలేయం మార్పిడికి సంబంధించి చెన్నైలో చికిత్స తీసుకున్నారు. అతనికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.10 లక్షలు చెక్కును ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శనివారం అందజేశారు.

కొత్త సందడి

కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు జిల్లా వాసులు సన్నద్ధమయ్యారు. ఈ క్రమంలో కేక్‌లు, రంగులు, పూలబొకేలు కొనుగోళ్లతో జిల్లా కేంద్రంలోని గంటస్తంభం మార్కెట్ శనివారం సాయంత్రం కిటకిటలాడింది. బేకరీలు, స్వీట్‌షాపు యజమానులు వివిధ రకాల కేక్‌లను సిద్ధం చేయగా... గంటల వ్యవధిలో అమ్ముడుపోయాయి. అలాగే మహిళలు ఇళ్ల ముందు ముగ్గులు వేసేందుకు రంగులు.. అధికారులు, ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు ప్రజలు పూలబొకేలు, దండలు కొనుగోలు చేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం



రంగులు కొనుగోలు చేస్తున్న బాలికలు



గంటస్తంభం సాక్షిగా కేకల విక్రయాలు



కిటకిటలాడుతున్న మార్కెట్



అమ్మకానికి సిద్ధంగా ఉన్న పూలబొకేలు



కేకులు కొనుగోలు చేస్తున్న బాలికలు

త్వరితగతిన నిర్మాణాలు



పూసపాటిరేగ: వెంపడాంలో జగనన్న కాలనీలో నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీపీ కల్యాణి, తదితరులు

- ఎంపీపీ మహంతి కల్యాణి

పూసపాటిరేగ:

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ మహంతి కల్యాణి అన్నారు. వెంపడాం జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాలనీలో సుమారు 70 శాతం నిర్మాణాలు దాదాపు పూర్తయ్యాయన్నారు. మిగిలిన లబ్ధిదారులు కూడా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. బిల్లులు కూడా త్వరగా మంజూరవుతున్నాయని చెప్పారు. లే అవుట్‌లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కల్యాణ చక్రవర్తి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ఎంపీడీఓ రామారావు, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసురావు, మండల ఇంజినీరింగ్ అధికారి శ్రీనివాసరావు, సర్పంచ్ పిన్నింటి కుమార్, ప్రజాప్రతినిధి పిన్నింటి ఎల్లంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం..

నెల్లిమర్ల: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి ఎస్‌వీ రమణమూర్తి సంబంధిత అధికారులకు సూచించారు. హౌసింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని సతివాడ జగనన్న లే అవుట్‌లో నిర్మాణంలోనున్న ఇళ్లను హౌసింగ్ డీఈఈ జి. మురళీమోహన్, ఎంపీడీఓ జి. గిరిబాలతో కలిసి పరిశీలించారు. నిర్మాణాలు ఏయే దశల్లో ఉన్నదీ ఆరా తీశారు.

ఇంకా నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులు వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి సత్యనారాయణ, ఈఓపీఆర్‌డీ భానోజీరావు, ఉపాధిహామీ ఏపీఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.



నెల్లిమర్ల: ఇళ్లను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి రమణమూర్తి, తదితరులు

గుంకలాం, సారికలో హౌసింగ్ డే

విజయనగరం రూరల్: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు అధికారుల బృందం గుంకలాం, సారిక గ్రామాల్లో హౌసింగ్ డే నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి అరుణకుమారి ఆధ్వర్యంలో మండల అధికారుల బృందం జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు, విద్యుత్, నీటి సౌకర్యాల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణాల బిల్లులకు ఎటువంటి ఇబ్బందుల్లేవని, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే జమవుతాయని స్పష్టం చేశారు. అదేవిధంగా లబ్ధిదారులకు వైఎస్సార్ క్రాంతిపథం ద్వారా మహిళా సంఘాల నుంచి రూ. 35 వేల రుణ సదుపాయం కల్పిస్తున్నామని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రోతు నారాయణ, సర్పంచ్ కునుకు వెంకటరావు, ఎంపీడీఓ గంటా వెంకటరావు, గృహ నిర్మాణశాఖ ఏఈ వర్మరాజు, పంచాతీ విస్తరణాధికారి డి.తిరుపతినాయుడు, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.



విజయనగరం రూరల్: గుంకలాం ఇళ్ల లబ్ధిదారులతో మండల అధికారుల బృందం

పరిశీలన



భోగాపురం: మండలం కేంద్రంలోని జగనన్న కాలనీలో లబ్ధిదారులకు సూచనలిస్తున్న ఎంపీడీఓ బంగారయ్య

భోగాపురం: ఇళ్ల నిర్మాణాలను త్వరిగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ దాసరి బంగారయ్య లబ్ధిదారులకు సూచించారు. హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జగనన్న లే అవుట్‌లో లబ్ధిదారులు చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సాయం, నిర్మాణ సామాగ్రితో నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టని ఎడల పట్టాలు రద్దు చేస్తామని హెచ్చరించారు. తమ కాలనీకి సీసీ రోడ్డు లేకపోవడంతో నిర్మాణ సామాగ్రి తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదారులు ఎంపీడీఓ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ఆయన స్పందిస్తూ కాలనీకి సీసీ రోడ్డు వేసేందుకు ఇప్పటికే ఇంజినీరింగ్ శాఖాధికారులు కొలతలు తీసుకున్నారని, త్వరలోనే పనులు చేపడతారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పాడికల అప్పయ్యమ్మ, పడాల భానుప్రకాష్, కొల్లు అప్పారావు, డీటీ శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ ఆర్.రాము, ఏపీఎం రమణ, వెల్ఫేర్ అసిస్టెంట్ సాయిగణేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా సీఎం జగన్



లబ్ధిదారులకు బుక్‌లెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

డెంకాడ: పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఉన్నారని, అందుకే సంక్షేమ పథకాలతో వారిని ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కొండరాజుపేట పంచాయతీ పరిధిలోని జగన్నాథపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం పనితీరుపై ఆరా తీయడంతో పాటు ఒక్కో కుటుంబానికి సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, సర్పంచ్ సరగడ కల్యాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు సరగడ బంగారురెడ్డి, ఎంపీడీఓ స్వరూపారాణి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ బలోపేతానికి కృషి

- ఏఎంసీ చైర్‌పర్సన్ శశిభార్గవి

విజయనగరం ఫోర్ట్: అధికారులు, పాలకమండలి సహకారంతో రైతులకు అండగా ఉంటూ మార్కెట్ కమిటీని మరింత బలోపేతం చేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్‌పర్సన్ ఎస్‌వీ శశిభార్గవి అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ పాలక మండలి పదవీ ప్రమాణ స్వీకారం జరిగింది. బాధ్యతలు చేపట్టిన ఆమెను పలువురు అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కెల్ల శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ రెడ్డి గురుమూర్తి, జొన్నవలస పీఏసీసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథ్, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్‌లు బొద్దాన అప్పారావు, బోడసింగి ఈశ్వరరావు, కర్రోతు నారాయణరావు, బి.అప్పలకృష్ణ, సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు.



బాధ్యతలు చేపడుతున్న ఏఎంసీ చైర్‌పర్సన్ శశిభార్గవి

వెయిట్‌లిఫ్టింగ్‌లో పతకాల పంట

విజయనగరం: జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. చెన్నైలోని నాగర్‌కోయిల్ వేదికగా డిసెంబర్ 28 నుంచి ఈ నెల 7వ తేదీ వరకు సాగే యూత్, జూనియర్స్, సీనియర్స్ పోటీల్లో పాల్గొన్న ఇరువురు క్రీడాకారులు పతకాల పంట పండించారు. పురుషుల 55 కేజీల విభాగంలో ప్రాతినిధ్యం వహించిన ఎస్.గురునాయుడు స్నాచ్‌లో 104 కేజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 129 కేజీలు కలిపి మొత్తం 233 కేజీల బరువు ఎత్తి బంగారు పతకం సాధించగా... 49 కేజీల విభాగంలో పాల్గొన్న వి.సుస్మిత స్నాచ్‌లో 70 కేజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 82 కేజీలు కలిపి 152 కేజీల బరువు ఎత్తి వెండి పతకం చేజిక్కించుకుంది. క్రీడాకారులిద్దరినీ జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ బీఎస్ఆర్ మూర్తి, అధ్యక్షులు బి.లక్ష్మి, కోచ్‌లు సీహెచ్ రాము, ఎం.శ్రీనివాస్ అభినందించారు.




జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు సాధించిన గురునాయుడు, సుస్మిత

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



భోగాపురంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అర్జేడీ చిన్మయిదేవి

భోగాపురం: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్–1ను అర్జేడీ చిన్మయిదేవి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం పెడుతున్నారా, లేదా అన్న విషయాలపై ఆరా తీశారు. సెంటర్‌లో ఉన్న కోడిగుడ్లు, ఇతర సరుకులను తనిఖీ చేశారు. హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రంలోని రికార్డులు, చేపడుతున్న కార్యక్రమాలు చక్కగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీడీపీఓ సుగుణవతి, ఏసీడీపీఓ తవిటినాయుడు, సూపర్‌వైజర్లు శాంతిలత, నాగమణి, కార్యకర్త అనురాధ, ఆయా వజ్రం, తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లు ఆకస్మిక తనిఖీ

గజపతినగరం: రైతుభరోసా కేంద్రాల ద్వారా మిల్లులకు వస్తున్న ధాన్యం నాణ్యతను సిబ్బంది సక్రమంగా తనిఖీ చేస్తున్నదీ లేదని సరిచూడాల్సిన బాధ్యత రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులదే అని పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ రవిశంకర్‌ను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుదర్శన్ దొర ఆదేశించారు. మండలంలోని ఎన్‌జీఆర్‌పురం గ్రామంలోని శ్రీవాసవి ఏజీఆర్ ఫుడ్ ఇండస్ట్రీస్ (రైస్‌మిల్లు) శనివారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి



జాకేరులో హౌసింగ్ లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

శృంగవరపుకోట:

గృహ నిర్మాణ లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసి సామూహిక గృహ ప్రవేశాలను నిర్వహించాలని వేపాడ మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ కోరారు. వేపాడ మండలం జాకేరు గ్రామంలో శనివారం నిర్వహించిన హౌసింగ్ డేలో ఆయన పాల్గొన్నారు. గృహ నిర్మాణానికి అవసరమైన రుణ సదుపాయం ఐకేపీల ద్వారా పొందవచ్చని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణంరాజు, ఎంపీడీఓ పట్నాయక్, ఉపాధిహామీ ఏపీఓ సన్యాసినాయుడు, ఐకేపీ ఏపీఎం శ్రీనివాసరావు, సచివాయలం సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతో పాటు భద్రత అవసరం



విద్యార్థులను అభినందిస్తున్న కేసలి అప్పారావు

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ అప్పారావు

నెల్లిమర్ల: విద్యార్థినులకు చదువుతో పాటు భద్రత అవసరమని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షన కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. బీఆర్ అంబేడ్కర్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులతో శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, బోధనేతర, సెక్యూరిటీ సిబ్బందితో సమావేశమై బాలల రక్షణపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెయింటింగ్, డ్రాయింగ్, పాటలు, చదువు విషయంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జి. హిమబిందు, సభ్యులు సుధారాణి పట్నాయక్, భవానీ, ప్రిన్సిపాల్ కె.ఉషారాణి, సిబ్బంది పాల్గొన్నారు.